# స్వచ్ఛంద సంస్థల ద్వారా విభిన్న సామర్థ్యం కలవారికి దీన్ దయాల్ పునరావాసం పథకం (సవరించిన డి.డి.ఆర్.యస్. పథకం)

## (Deendayal Disabled Rehabilitation Scheme to promote Voluntary Action for Persons with Disabilities (Revised DDRS Scheme))

తన పంచవర్ష ప్రణాళికలను విజయవంతం చేయడానికై కేంద్రప్రభుత్వం విభిన్న సామర్థ్యం కలవారి వివిధ పునరావాస పథకాలను స్వచ్ఛంద సంస్థల ద్వారా అమలు చేయ తలపెట్టినది. అందుకు అవసరమైన నిధులను గ్రాంటుల రూపంలో స్వచ్ఛంద సంస్థలకు అందిస్తోంది.

పి.డబ్ల్యూ.డి. చట్టంలోని 66 సెక్షన్ ను మరింత బాగా అమలు చేయాలని తలపెట్టి 1999లో అప్పటి వరకు అమలులో ఉన్న నాలుగు వేర్వేరు విభిన్న సామర్థ్యం కలవారికి ఉద్దేశించిన పథకాలను . "విభిన్న సామర్థ్యం కలవారి కోసం స్వచ్ఛంధ సేవా కార్యక్రమాల అభివృద్ధి పథకం " ("Scheme To Promote Voluntary Action for Persons with Disabilities") అనే పేరుతో కేంద్ర రంగ పథకం గా ఒకే గొడుగు క్రిందికి తీసుకురావడం జరిగింది. ఇలా అన్ని పథకాలు కలిపిన ఈ కొత్త పథకం 1.4.2003 నుండి అప్పటి ఇంచార్జి మంత్రి గారి ఆమోదంతో అమలులోకి వచ్చింది. "దీన్ దయాల్ పునరావాస పథకం " (DDRS) అనే కొత్తపేరుతో ఈ పథకాన్ని పిలవడం జరుగుతోంది. ఏది ఏమైనా నిధుల నిబంధనలు 2003 లో మార్పులు చేయలేదు.

స్వచ్ఛంద సంస్థలకు ఈ "దీన్ దయాల్ పునరావాస పథకం " క్రింద పిల్లలకు మరియు విభిన్న సామర్థ్యం కలవారికి వివిధ రకాలైన సేవలు అందించడం జరుగుతోంది. ఉదా ...

i. పూర్వ శిశు విద్య మరియు వారికి సంబంధించిన కార్యక్రమాలు
ii. ప్రత్యేకమైన విద్య
iii. వృత్తి విద్య మరియు ఉద్యోగ నియామకాలు
iv. సామాజిక పునరావాస కార్యక్రమాలు
v. మానవ వనరుల అభివృద్ధి
vi. మానసిక సమస్యలు కలవారి మానసిక – సామాజిక పునరావాసం
vii. కుష్టు రోగులు మరియు నయమైన వారి పునరావాసం మొదలగునవి

పి.డబ్ల్యూ.డి లకు సహాయ పరికరములు మరియు పనిముట్లు అందించే మరో కేంద్ర రంగ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకాన్ని " విభిన్న సామర్థ్యం కలవారికి పరికరములు, పనిముట్లు కొనుగోలు మరియు అమరిక పథకం" (Scheme of Assistance to Disabled Persons for Purchase/Fitting of Aids/Appliances (ADIP)". పిలుస్తున్నారు.

డి.డి.ఆర్.యస్. మార్గదర్శక సూత్రాల లో భాగంగానే స్వచ్ఛంద సంస్థలు అందించే సేవలకు వివిధ రకాలైన నమూనాగా ఎంచుకున్న ప్రాజెక్టులకు కూడా నిధులు సహాయం కేంద్రప్రభుత్వం అందజేస్తోంది. నమూనాగా ఎంచుకున్న ప్రాజెక్టులు ఈ క్రింది వివరాలు ఇవ్వవలసి ఉంటుంది.

i. ఉద్దేశ్యాలు, ఎలాంటి సమస్యలు పరిష్కరిస్తారు, ఎవరితో, ఏ రకమైన అంగ వైకల్యం కలవారికోసం పనిచేస్తారు, వారి వయస్సు, మరియు కనీస స్థాయిలో లబ్దిపొందనున్న వారి సంఖ్య.

ii. ఒక్కో ఉపాధ్యాయుడికి – లబ్ది దారుల సంఖ్య ( పూర్వ శిశు విద్య మరియు ప్రత్యేక పాఠశాలలకు)

iii. వృత్తి పరమైన శిక్షణైతే ఎన్ని విభాగాలు మరియు విభాగాల వివరములు (లిస్టు)

iv. ఒక్క నిర్దిష్ట సంఖ్యగల లబ్ది దారులకు గరిష్టంగా అనుమతించే పెట్టుబడి వ్యయాలు, నిర్వహణా వ్యయాల మొత్తాల వివరములు మరియు వ్యయ నిబంధనల వివరములు

ఈ పథకం క్రింద స్వచ్ఛంద సంస్థలకు సహాయం చేసే విధానం ఏమిటంటే సంబంధిత నమూనా ప్రాజెక్టుల వ్యయంలో 90 శాతం వరకు గ్రాంటుల రూపంలో వ్యయ నిబంధనలకు లోబడి అనుమతించిన మేరకు నిధులు అందజేస్తారు. 2007-08 నుండి అమలులోకి వచ్చిన ప్రాజెక్టు వ్యయంలో ప్రతి ఏడాది తరువాత ఏడాదికి 5 శాతం నిధులను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సేకరించ వలసి ఉంటుంది. అదే పట్టణ ప్రాంతాలలోనైతే  స్వచ్ఛంధ సంస్థలు స్వావలంబన సాధించేందుకు 7 సంవత్సరాల వరకు నిధులను అందించి ప్రోత్సహిస్తుండడం జరుగుతోంది. ఈ విధమైన ప్రాజెక్టు వ్యయం లో బయటి నిధుల సేకరణ పోగా 75 శాతం నిధుల వరకు ఈ పథకం క్రింద అంద జేయడం జరుగుతుంది.

ఒకవేళ నమూనా ప్రాజెక్టులో ఏడాదిలో మొత్తం నిర్వహణ వ్యయం క్రింద గ్రాంటు ఇచ్చివున్నట్టయితే సరాసరి 80 శాతం గ్రాంటు పెట్టుబడి వ్యయానికి గాను 20 శాతం నిధులు నిర్వహణలకు గాను ప్రతిపాదించి వెచ్చించవలసి ఉంటుంది.

**ఉద్దేశ్యాలు**

ఈ పథకం ఉద్దేశ్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

**3.1.1** విభిన్న సామర్ధ్యం కలవారికి సమాన అవకాశాలు కల్పన, సమానత్వం, సామాజిక న్యాయం మరియు వారి సాధికారతకు మరియు వారు సామర్ధ్యం పెంచుకునే సరైన పరిస్థితులు కల్పించడం.

**3.1.2.** 1995 చట్టం ప్రకారం విభిన్న సామర్ధ్యం కలవారితో  స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాల మరింత బాగా అమలు కావడానికి ప్రోత్సాహించడం .(సమాన అవకాశాలు మరియు హక్కుల పరిరక్షణ)

## పథక అమలు విధానం మరియు వ్యూహం

ఈ పథక అమలు విధానం మరియు వ్యూహం క్రింద స్వచ్ఛంద సంస్థలకు ఆర్థికసాయం అందించడం ద్వారా విభిన్న సామర్థ్యం కలవారి అవసరాలకు అనుగుణంగా పునరావాస కార్యక్రమాల క్రింద అన్ని రకాల సమగ్ర సేవలు అందుబాటులోకి తేవడం . ముఖ్యంగా త్వరితగతిన చొరవ తీసుకోవడం, రోజువారీ జీవనానికి అవసరమైన శిక్షణ ఇవ్వడం,విద్య, ఉపాధి కల్పనకు దోహదపడే వృత్తి శిక్షణలు, అవగాహనా శిక్షణ లాంటివి అందివ్వడానికి తోడ్పడడం. విభిన్న సామర్థ్యం కలవారు సమాజ ప్రధాన స్రవంతిలో భాగస్వాములై వారి శక్తి సామర్థ్యాలను పెంచుకొనేవిధంగా చేయడం. దీనికోసం ఎక్కువగా విద్య మరియు శిక్షణలపై దృష్టి సారించడం. ఈ విధంగా అనుకొన్న ఉద్దేశ్యాల లక్ష్యాలను సాధించడానికి గాను ఈ క్రింది ముఖ్యమైన వ్యూహ్యాలను అనుసరిస్తున్నారు.

i. విద్యాపరమైన అవకాశాలను మెరుగుపరచడం తోపాటు అన్ని స్థాయిలలో వృత్తి పరమైన మరియు ఉద్యోగ పరమైన అవకాశాలను అందిండం. ముఖ్యంగా ఆదాయం కల్పించే వృత్తులలో మరియు లాభదాయకమైన ఉపాధి పనులలో అవకాశాలను పెంచడం
ii. పై అన్ని విషయాలకు మద్దతుగా అవసరమైన సంఘటిత మరియు అసంఘటిత రంగాలలో ఉద్యోగాల కల్పన మరియు వాటి నియామక అవకాశాలను పెంచడం
iii. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని అందరు విభిన్న సామర్థ్యం కలిగిన వారిగి అందుబాటులో సమగ్ర సామాజిక పునరావాస పథకాలను అమలు చేయడం
iv. మానవ వనరుల అభివృద్ధి కొరకై విభిన్న సామర్థ్యం కలవారికోసం పనిచేసే అన్ని రకాల పథకాల గురించి, ప్రాజెక్టుల గురించి మరియు కార్యక్రమాలు గురించి వివిధ స్థాయిలలో , వివిధ రకాలు శిక్షణలు ఇవ్వడం
v. ముద్రణ, సమాచార పంపిణీ , శిక్షణా సామగ్రి అభివృద్ది లాంటి అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనివ్వడం
vi. వివిధ స్థాయిలలో స్వయం సహాయక సంఘాల ఏర్పాటు వాటి సమాఖ్య ల ఏర్పాటు మరియు స్వావలంబనమైన జీవితం గడపడానికి అవసరమయ్యే విధంగా తోడ్పడడానికి గాను పూర్తి సామగ్రి,సామర్థ్యం గల శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడం
vii. వివిధ రంగాల తో కూడిన సంస్థల మధ్య సహకారము మరియు సమన్వయముతో కలసి పనిచేసే విధంగా అనుసంధాన వ్యవస్థను ఏర్పాటు చేయడం
viii. విభిన్న సామర్థ్యం కలవారికి తోడ్పడే విధంగా పనిచేస్తున్న ప్రాజేక్టులలో పర్యావరణానికి మంచి చేసే విధమైన పద్ధతులను అమలు చేయడం
ix. భవన నిర్మాణ మరియు నిర్వహణ రంగాలలోని వారికి సహాయ పడే విధంగా తగిన విధమైన ఫర్నిచర్ , వస్తు సామగ్రి మరియు యంత్ర పరికరములు ఏర్పాటు చేయడం

x. సామాజిక, సాంస్కృతిక రంగాలలో ముఖ్యంగా ఆటలు, విశ్రాంతి సమయ కార్యక్రమాలు, విహార యాత్రలు, సృజనాత్మకమైన కళలు మొదలగునవి కలుపుకొని పోయే విధమైన వివిధ రకాల వసతులను కల్పించుట.

xi. సరైన గృహ వసతి లభ్యమయ్యేట్లు సహాయం చేయుట మరియు సరైన వసతి సౌకర్యాలతో కూడిన వసతి గృహాలు సమకూర్చుటకు చేయూత నివ్వడం

xii. వివిధ రకాల అధ్యయనాలకు మరియు సర్వేలకు సహాయ పడుట.

xiii. వివిధ రకాల అభివృద్ధి అంశాలపై అధ్యయనాలు (రీసెర్చి) మరియు వినూత్న వ్యూహ్యాలతో కూడిన వస్తువుల ఉత్పత్తి మరియు సాంకేతి పరమైన ముందడుగు వేయడానికి మరియు నాణ్యపరమైన అంశాలకు చేయూత నివ్వడం

xiv. విభిన్న సామర్థ్యం కలిగిన వారి పౌర హక్కులు, వినియోగదారుల హక్కులు, మానవ హక్కులు పరిరక్షణకు దోహదపడే అంశాలకు సహాయ పడుట

xv. న్యాయపరమైన సలహాలు , అవగాహన కల్పించడంతో పాటు న్యాయపరమైన అంశాల విశ్లేషణ మరియు ప్రస్తుత్తమున్న న్యాయ వ్యవహారాలలో మార్పుచేర్పులకు అవసరమైన సాయం అందించడం

xvi. 1995 చట్టం (సమాన అవకాశాలు మరియు హక్కుల పరిరక్షణ) మేరకు విభిన్న సామర్థ్యం కలిగిన వారికి అవసరమైన వివిధ రకాల ఇతర సహాయాలను అందించడం

**ఈ పథకం ద్వారా దిగువ తెలిపిన ఆదర్శ ప్రాజెక్టులకు సహాయం అందించడం జరుగుతుంది**

**I. పూర్వ పాఠశాల మరియు తొలినాళ్లలోనే తగినసహకారం మరియు శిక్షణ ఇచ్చే ప్రాజెక్టులు**

ఈ ప్రాజెక్టు చంటి బిడ్డలను మరియు మరియు 6 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు ఉద్దేశించినది. వారికి పూర్వ పాఠశాలలు ప్రత్యేకంగా ఏర్పాటు తో పాటు వారు సరైన వయస్సులో ఇతర సాధారణ పాఠశాలలకు వెళ్లేందుకు సహాయం చేయడం జరుగుతుంది. అంతేగాక ఈ ప్రాజెక్టు ద్వారా పిల్లలకు తగిన చికిత్సలు అందిస్తూ, వారికి పగటి పూట సంరక్షించు కేంద్రాల ఏర్పాటు తో పాటు వారి తల్లిదండ్రులకు సరైన సలహాలివ్వడం జరుగుతుంది.

**II. ప్రత్యేక పాఠశాలలు**

ఈ ప్రాజెక్టు ద్వారా ఏర్పాటు చేసే ప్రత్యేక పాఠశాలలు మానసిక వికలాంగులకు, వినికిడి సమస్య, మూగ, గ్రుడ్డి పిల్లలకోసం ఉద్దేశించినది. సమాజంలో వారు అందరిలా జీవనం సాగించేందుకు రోజువారీ వారి పనులు చేసుకోనేందుకు దోహదపడే విధంగా వారికి శిక్షణ ఇస్తారు.

ఈ పాఠశాలలో ముఖ్యంగా విషయాలు తెలియజెప్పే సామర్థ్యంలోనూ (కమ్యునికేషన్ స్కిల్ లో), మరియు ఇతర అంశాలను గుర్తించే విధానంలోనూ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దీనితో పాటు వారు సాధారణ పాఠశాలల ద్వారా కూడా నేర్చుకోవడానికి మరియు సమాజంలో

సాధారణంగా జీవించడానికి వారిని అన్ని విధాలా సిద్ధం చేస్తారు. ఈ పథకం క్రింద మంజూరయ్యే నిధులలో వారు ఆ పాఠశాలలోనే ఉండి చదువుకునే వసతులు కూడా కల్పించడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు ప్రత్యేక పాఠశాలలు శారీరక వైకల్యం ఉన్న పిల్లలకు కూడా నిధులు అందజేస్తోంది. అయితే దీనికి ఆదర్శ ప్రాజెక్టు అనేది లేదు.

**III. మెదడు పక్షవాతం వున్న పిల్లలకోసం ప్రాజెక్టు**

ఈ ప్రాజెక్టు కూడా ప్రత్యేక పాఠశాలలకు ఉన్న ఉద్దేశాలు కలిగి ఉంటుంది.అయితే వ్యక్తిగతంగా ఎక్కువ దృష్టి పెట్టి చికిత్స అందించవలసిన పిల్లలకు ఇందులో అవకాశం ఉంటుంది.

**IV. వృత్తి శిక్షణా కేంద్రాలు**

15-35 సంవత్సరాల వయస్సు మధ్యగల విభిన్న సామర్థ్యం కలవారి కోసం ఈ ప్రాజెక్టు పనిచేస్తుంది. వీరు తమ ఆర్థిక స్వతంత్రం కలిగిన వారుగా మెలుగుటకు అవసరమైన నైపుణ్యాలను అందిస్తారు. ఈ పథకంలో ఏఏ రకమైన వృత్తులలో శిక్షణ అందించేది వాటికి నిర్దేషించిన కాల వ్యవధిని పొందుపరచడం జరుగుతుంది.

**V. వస్తువులు తయారు చేయు కేంద్రాలు**

ఈ ప్రాజెక్టు వృత్తి శిక్షణా కేంద్రాలు కలిగిన లక్షణాలనే కలిగి ఉంటుంది. అయితే ఇక్కడ వారికి ఆదాయ ఉత్పత్తి అవకాశాలను అందివ్వడం కోసం ప్రధానంగా ఉద్దేశించబడినది.

**VI. కుష్టురోగం నివారణ పొందిన వారి పునరావాస ప్రాజెక్టు**

కుష్టురోగానికి గురై నివారణ పొందిన వారికి సాధికారత పెంచి వారిలో నిబిడీకృతమైన నైపుణ్యాలను వెలికి తీసి వారి సామాజిక ఆర్థిక స్థితి గతులను మెరుగుపరచడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. అంతేగాక దీనిలో వృత్తి శిక్షణ కేంద్రాలు ఉంటాయి. అవసరమైతే ఎక్కువ మంది విభిన్న సామర్థ్యం కలవారు ఉంటే ఇంటి వద్దనే వీరికి శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**VII. మానసిక రోగులకు చికిత్స మరియు నియంత్రించే మానసిక ,సామాజిక పునరావాస కేంద్రం**

మానసిక రోగంతో భాదపడుతున్న వారు ఆసుపత్రిలో / ఆశ్రమాల నుండి చికిత్స పొందిబయటికి వచ్చిన తరువాత వారి జబ్బును సరైన విధంగా నియంత్రించడం మరియు పునరావాసం కల్పించడం కోసం ఉద్దేశించబడినదే ఈ ప్రాజెక్టు. మానసిక రోగంతో భాదపడేవారికి తగిన వృత్తి పరమైన శిక్షణలు అందించి ,వారికి వారి కుటుంబ సభ్యులకు సరైన సలహాలు మరియు విషయాలు తెలియజెప్పి కుటుంబంలోనూ, సమాజంలోనూ వారిని కలుపుకుపోయే విధంగా చేయడం . మానసిక రోగులకు వారికి ఉన్న జబ్బుపై సరైన సలహాలు ఇవ్వడం మరియు చికిత్స అందిస్తూ వారికి కాలానుగుణంగా వచ్చే మానసిక సమస్యలను అధిగమించేటట్టు చేయడం.

VIII. **విభిన్న సామర్థ్యం కలవారి వివరాల సేకరణ, వారిని గుర్తించడం మరియు అవగాహన కల్పన**

విభిన్న సామర్థ్యం కలవారిని తొలిదశలోనే గుర్తించడంతో పాటు వారికి సరైన అవగాహన కల్పించడం. వారిని ఎలా చూసుకోవాలో అనే విషయాలపై తల్లిదండ్రులకు మరియు సంరక్షకులకు తెలియజెప్పడం ఈ ప్రాజెక్టు ఉద్దేశాలలో భాగంగా ఉంది.అంతే గాక వివిధ రకాలు వైకల్యాలకు తగిన పునరావాస పద్ధతులను తెలియ జెప్పడం మరియు మారుతున్న పరిస్థితులను తెలుసుకోవడానికి వివిధ అధ్యయనాలు చేపట్టడం.

IX. **ఇంటిలోనే పునరావాస కార్యక్రమం/ఇంటి నిర్వహణ కార్యక్రమం**

విభిన్న సామర్థ్యం కలవారి కుటుంబ సభ్యులకు అవగాహన మరియు శిక్షణతో పాటు, ఇంటి వాతావరణంలోనే విభిన్న సామర్థ్యం కలవారికి సాధారణ సమాచార నైపుణ్యాలు, రోజువారీ జీవనానికి సంబంధించిన విషయాలను నేర్పడంతో పాటు సరైన సలహాలతో, సహకారంతో ఎక్కడికైనా వెళ్ళివచ్చేట్టు చేయడం మొదలగునవి ఈ ప్రాజెక్టు పరిధిలోనికి వస్తాయి.

X. **సామాజిక ఆధారిత పునరావాసం**

ఈ ప్రాజెక్టు ద్వారా విభిన్న సామర్థ్యం కలవారికి తగిన శిక్షణ, పునరావాసం కల్పించి వారు తమ సామాజిక వర్గాలతో సులభంగా కలిసేటట్టు చేయడం. ఎక్కడయితే విభిన్న సామర్థ్యం కలవారు సేవలు అందుకోవడానికి ముందుకు రాకుండా భయపడి ఉన్న పరిస్థితులు ఉంటే అక్కడ ముఖ్యంగా తమ కుటుంబంతోనూ, సమాజంతోనూ, ఆరోగ్య కార్యకర్తలతోను కలసిమెలసి ఉండేటట్లు చేసి వారికి అవసరమైన సేవలను అందుకొనే విధంగా సంస్థాగతం కాని వాతావరణం కల్పించడం. ఈ తరహా ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంత వాతావరణాలకు అతికినట్టు సరిపోతాయి.

XI. **కంటి చూపు సరి చేయు కేంద్రాలు**

ఈ ప్రాజెక్టు ద్వారా కంటి చూపు మందగించిన వారికి వైద్య పరమైన పునరావాసం కల్పించడం జరుగుతుంది. ఈ కేంద్రం ద్వారా కంటి చూపు మందగించిన వారిని గుర్తించడం, చూపును పరీక్ష చేయడం , మదింపు చేయడం, పునరావాసం మరియు సలహా లు ఇవ్వడం చేస్తారు. కంటి చూపు సరిగా లేని వారికి వ్యక్తిగతంగా సరైన విధంగా వారికి సలహాలు ఇచ్చి వారికి గరిష్టంగా చూపు పెరిగేటట్లు చేయడం

XII. **మానవ వనరుల అభివృద్ధి ప్రాజెక్టు**

XIII. ప్రత్యేక విద్యలో భాగంగా శిక్షణ ఇచ్చేవారికి శిక్షణలు ఇవ్వడం, సమాచారం మరియు వనరుల లభ్యమయ్యే కేంద్రాలను అభివృద్ధి చేయడం, వనరులను సమీకరణ మరియు అనుసంధానం చేసి విభిన్న సామర్థ్యం కలిగిన వారి పునరావాస కల్పనా రంగంలో కృషి చేయడం.

XIV. **సదస్సులు, గ్రామీణ ప్రాంతాలలో పర్యటనలు**

ఈ ప్రాజెక్టు పరిధిలో సదస్సులు, కార్యశాలల నిర్వహణ, గ్రామీణ ప్రాంతాలలో క్షేత్ర పర్యటనలకోసం ఉద్దేశించినది. దీనికోసం ఒకేసారి పెద్దమొత్తంలో గ్రాంటు అందజేస్తారు. అయితే ఈ కార్యక్రమాలు ప్రత్యేక ఉద్దేశాలను, రాబోయే ఫలితాలను మదింపు చేసే వీలు వుండే విధంగా నిర్దిష్టంగాఉండాలి.

XV. **పర్యావరణ అభివృద్ధి మేలు చేసే విధమైన వికలాంగుల ప్రాజెక్టులు**

విభిన్న సామర్థ్యం కలవారు పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు గాను తోటపని, మొక్కల పెంపకం, నర్సరీలు పెంచడం మరియు మొక్కలు నాటడం లాంటివి ఈ ప్రాజెక్టు పరిధిలో చేపట్టడం జరుగుతుంది.

XVI. **కంప్యూటరు గ్రాంటు**

కంప్యూటర్ ను కొనుగోలు చేసుకోవాలంటే సరైన వసతి మరియు సాంకేతిక విలువులున్నదై ఉండాలి. కంప్యూటర్ కొనుగోలు చేయాలంటే నిధులు గ్రాంటు రూపంలో అందజేస్తారు. అదే విధంగా కంప్యూటర్ కోసం వేరే ఈ పథకంలోని ఇతర ప్రాజెక్టుల ద్వారా కూడా గ్రాంటు తీసుకొనే వీలు వుంది.

XVII. **భవన నిర్మాణం**

భవన నిర్మాణం కోసం ఈ ప్రాజెక్టు క్రింద సహాయం చేయడం జరుగుతుంది. తరగతి గదుల నిర్మాణం, వృత్తి శిక్షణా కేంద్రాలు మరియు ఉపాధి కల్పించు కేంద్రాలకు మరియు వసతి గృహాలకు అవసరమైన భవనాల నిర్మాణాలకు ఇందులో సహాయం అందజేయడం జరుగుతుంది.

XVIII. **న్యాయ పరమైన అక్ష్యరాస్యత , న్యాయ సలహాలు, న్యాయ పరమైన సహాయం మరియు విశ్లేషణతో పాటు ప్రస్తుతమున్న న్యాయ విషయాల సమీక్ష**

పారాలీగల్ శిక్షణకు మరియు వారి గౌరవవేతనం చెల్లించుటకు మరియు ఇతర సిబ్బంది జీతాలు, కోర్టు ఖర్చులు మరియు ఇతర చెల్లింపులు ఈ ప్రాజెక్టు తరపున చేపడుతున్నారు.

XIX. **జిల్లా విభిన్న సామర్థ్యం కలవారి పునరావాస కేంద్రాలు**

జిల్లా స్థాయిలలో ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశ్యంచో ఏర్పాటు చేసి జిల్లా విభిన్న సామర్థ్యం కలవారి పునరావాస కేంద్రాలు కాల క్రమేణా స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పనున్నారు. వీటి ద్వారా అట్టడుగు వర్గాలకు చెందిన వారికి కూడా అవగాహనా కల్పన, పునరావాసం మరియు శిక్షణ అందించడం జరుగుతుంది.

**ఈ క్రింది అంశములు వివిధ ఆదర్శ ప్రాజెక్టులలో ఆర్థిక సహాయం అందివ్వవలెనంటే పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుంది**

**I. తరచూ వచ్చే నిర్వహణ వ్యయం (Recurring expenditure)**

i. స్వచ్ఛంద సంస్థలు నియమించుకునే సిబ్బంది గౌరవవేతనం
ii. లబ్ధిదారుల ప్రయాణ ఖర్చులు
iii. వసతి గృహాల నిర్వహణ మరియు ఉపకార వేతనాలు
iv. ముడి సరుకుల ఖర్చు
v. కార్యాలయ నిర్వహణ ఖర్చులు ( కరెంట్, నీరు)
vi. అద్దె

**II. ఒకసారి పెట్టే పెట్టుబడి వ్యయం (Non-recurring expenditure)**

i. ఫర్నీచర్
ii. పరికరములు
iii. భవన నిర్మాణం
iv. పుస్తకాల కొనుగోలు

వ్యయనియమావళి పథకంలో పొందుపరచడం జరిగింది.అదే విధంగా అన్ని రకాలు నిర్వహణ వ్యయాలకు మరియు పెట్టుబడి వ్యయాలకు ఒక గరిష్ట మొత్తం నిర్ణయించడం జరిగింది.

**అర్హత కలిగి సంస్థలు**

ఈ దిగువ తెలిపిన సంస్థలు ఈ పథకం క్రింద నిధులు పొందడానికి అర్హమైనవి. :

i. సంస్థలు 1860 (XXI of 1860 చట్టం క్రింద నమోదై ఉండాలి. లేదా ఆయా రాష్ట్రాలలోని/ కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన సంబంధిత చట్టం క్రింద నమోదై ఉండాలి. లేదా
ii. చట్టం పరిధిలో పబ్లిక్ ట్రస్టు క్రింద నమోదు కాబడి ఇంకా పనిచేస్తున్నదై ఉండాలి
iii. సెక్షన్ 25, 1958 కంపెనీల చట్టం క్రింద నమోదు కాబడిన అనుమతి పొందిన సేవా కంపెనీలు. నిధులకోసం.దరఖాస్తు చేసే నాటికి మరో రెండు సంవత్సరముల పాటు నమోదు అయిన రిజిస్ట్రేషన్ చెల్లుబాటు అయ్యే సంస్థలు

గమనిక : కొన్ని ప్రత్యేక సందర్బరాలలో , సంస్థలకు నిర్ణయించిన కనీస కాల వ్యవధిని కార్యదర్శి, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ వారు పై నిబంధనల ప్రక్కన పెట్ట వచ్చు. అయితే వారు దానికి సంబంధించిన కారణాలను న్యాయ పరమైన అంశాలను వ్రాత పూర్వకంగా పొందు పరచవలసి ఉంటుంది.

సంస్థ తప్పనిసరిగా పేరా 3.4.1(i) to (iii) లో పొందు పరచిన మేరకు దిగువ తెలిపిన లక్షణాలు కలిగి ఉండాలి.

i. నిర్వహించే బోర్డు మరియు కమిటికి చెందిన వారి అధికారాలు, విధులు, భాధ్యతలను నిర్ణయించి వాటిని వ్రాత పూర్వకంగా పొందుపరచబడి ఉండాలి.
ii. పథక నిర్వహణకు కావలసిన వనరులు, వసతులు మరియు అనుభవం కలిగి ఉండాలి
iii. వ్యక్తిగత లేదా వ్యక్తుల సమూహానికి లాభం కల్పించేదిగా ఉండకూడదు. మరియు లాబాపేక్ష కలిగి ఉండరాదు.
iv. లింగ,మతం, ప్రాంతం పేరిట వ్యక్తులను లేదా బృందాలపై వివక్షత చూపే సంస్థ అయి ఉండరాదు
v. ఏర్పాటై రెండు సంవత్సరాలపై బడి ఉండాలి
vi. సంస్థ ఆర్థిక పరిస్థితి బలమైనదిగా ఉండాలి

గమనిక : కొన్ని ప్రత్యేక సందర్భాలలో కార్యదర్శి ఆర్థిక సలహాదారులతో సంప్రదించి సంస్థ అనుభవం, ఏర్పాటైన తరువాత కాలవ్యవధి, మరియు ఆర్థిక పరిపుష్టత అనే విషయాల పై వెసులుబాటు ఇచ్చే అవకాశం ఉంది. వీటి కారణాలను వ్రాత పూర్వకంగా పొందుపరచవలసి ఉంటుంది.

**నిధుల సహాయానికి గల నియమావళి (NORMS OF FINANCIAL ASSISTANCE)**

నిధులు ఎంత మొత్తం ఇవ్వవలెనసేది ప్రతిపాదిత ప్రాజెక్టును అవసరం బట్టి ఉంటుంది. వ్యయ నిబంధనలను అనుసరించి ప్రతిపాదిత బడ్జెట్ మొత్తంలో 90 శాతం వరకు ఒక ప్రాజెక్టుకు అందజేయవచ్చు. స్వచ్ఛంద సంస్థల స్వావలంబన ప్రోత్సహించడానికి 7 సంవత్సరాలకోసం దరఖాస్తు చేసుకొన్న పట్టణ ప్రాంతాలలోని సంస్థలకు అందజేస్తారు. ఏడాది తరువాత ఏడాదికి 5 శాతం వరకు బయటి నిధులను సేకరించవలసి ఉంటుంది. అలా ఇచ్చే నిధులను 75 శాతం వరకు తగ్గించడం జరుగుతుంది.

గ్రాంటులకు సంబంధించిన పూర్తి నిబంధనలు **Annexure XIV to XVI in Part A** 3.5.3 లో పొందు పరచడం జరిగింది. ఈ పథకం క్రింద రూపొందించిన ప్రతిపాదనలకు ఇంతకుమునుపే నిధులు పొందిన సంస్థలు లేదా వేరే అధికార మార్గాల ద్వారా నిధులు రావచ్చని భావిస్తున్న సంస్థలను వాటిని దృష్టిలో పెట్టుకొనే నిధులను మంజూరు చేస్తారు. దరఖాస్తులోనే దానికి తగిన సమాచారము మరియు ధృవీకరణను ఆ మేరకు పొందు పరచవలసి ఉంటుంది.

**దరఖాస్తు మరియు మంజూరు (APPLICATION AND SANCTION)**

**కొత్త ప్రాజెక్టులకు (For new projects)**

కొత్త ప్రాజెక్టులకు గ్రాంటు నిధులు మంజూరు చేయాలంటే ఆయా రాష్ట ప్రభుత్వం / రాష్ట్ర కమీషనర్లు/ జాతీయ సంస్థలు/సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ నిర్దేషించిన ఇతర విధానం

ద్వారా నిర్ణీత ఫారంతో  సిఫార్సు పంపవలసి ఉంటుంది. ఏది ఏమైనా కొత్త ప్రాజెక్టుల క్రింద ఉద్యోగుల శిక్షణకు అయితే దరఖాస్తులను తప్పనిసరిగా భారత పునరావాస మండలి (RCI) అనుమతి మరియు సహకారం పొందవలసి ఉంటుంది.

**ఇది వరకే నడుస్తున్న ప్రాజెక్టులకు( For continuing projects)**

I. నిర్ణీత ఫారంలో నింపిన దరఖాస్తును నిధుల మంజూరు కోసం అందజేయవసి ఉంటుంది.

నిధులు విడుదలకు ఈ క్రింది తెలిపిన పత్రాలు అవసరమౌతాయి.

i. ఈ ఆర్థిక సంవత్సరానికి అవసరమయ్యే బడ్జెట్ అంచనాతో పాటు అవసరమైన గ్రాంటు వివరములు(నిర్వహణ వ్యయం మరియు పెట్టుబడి వ్యయం వివరములు విడి విడిగా చూపాలి)
ii. ఇది వరకు మంజూరయిన గ్రాంటు నిధులకు ఖర్చులయిన వివరములు పొందుపరిచిన గత సంవత్సరపు ఆడిట్/ఆడిట్ కాని లెక్కల వివరములు.
iii. వసూళ్ళు, చెల్లింపుల పట్టిక, ఆదాయ, వ్యయాల పట్టిక మరియు ఆస్తి, భాధ్యతల పట్టికలు
iv. గత సంవత్సరమునకు సంబంధించిన వార్షిక నివేదిక
v. మంజూరయిన నిధులకు అంశాల వారీగా ఆడిటరు వినియోగ ధృవపత్రాలు ..అవి
vi. సిబ్బంది వివరమలు
vii. లబ్దిదారుల వివరములు
viii. పాలకవర్గంలోని సభ్యుల వివరమలు
ix. ఇంకా ఏదైనా వివరములు అవసరమైనచో లేదా అడిగి ఉంటే అవి.